అక్షర దర్బార్

www.aksharadarbar.com

voice of the people

వెల ₹5

శనివారం 8, ఫిబ్రవరి 2025 | సంపుటి :02 | సంచిక :02 | పేజీలు :06

## ఢిల్లీ కోటపై కాషాయ జెండా

- దాదాపు 27 ఏళ్ల తర్వాత రాష్ట్రంలో అధికారం
- 48 స్థానాల్లో బీజేపీ విజయదుంధుబి
- 22 స్థానాలతో సరిపెట్టుకున్న ఆప్
- మూడోసారి చతికిలపడ్డ కాంగ్రెస్
- బిగ్ జీరో సొంతం చేసుకున్న హస్తంపార్టీ

06

## విభేదాలొద్దు..



- గ్రామాల్లో అందుబాటులో ఉండండి
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలి
- స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి
- కాంగ్రెస్ శ్రేణులకు మంత్రి సీతక్క దిశానిర్దేశం

05




## రాకేష్ భేష్

### సాధారణ స్థాయి నుంచి ఎదిగిన ఓరుగల్లు యువకుడు

- టెక్ దిగ్గజ కంపెనీల్లో తనదైన ముద్ర
- మైక్రోసాఫ్ట్, సేల్స్ ఫోర్స్ సంస్థల్లో కీలక బాధ్యతలు
- బిట్స్ పిలానీ నుంచి ఏఐలో మాస్టర్స్ డిగ్రీ..
- విద్యార్థి స్థాయి నుంచే పరిశోధనల్లో మేటి..

02

# ఇండ్ల జాగకు పట్టా పాస్‌బుక్

- 2 ఎకరాల 6 గుంటల భూమికి ఎసరు !
- కమలాపూర్ తహసీల్దార్ బరితెగింపు
- మాజీ సర్పంచ్‌తో కుమ్మక్కై దందా
- అయినా మారని అధికారుల తీరు
- అక్రమాలకు అడ్డాగా మారిన మండల రెవెన్యూ కార్యాలయం

04

- రెవెన్యూ అధికారుల తీరుపై గ్రామస్తుల ఆగ్రహం
- బాధ్యులైన ఆఫీసర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- ఇప్పటికే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు
- త్వరలోనే కలెక్టర్, సీపీని కలిసేందుకు రెడీ
- రైతు నుంచి లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన గత ఎమ్మార్వో..




రెవెన్యూశాఖలోని కొందరు అధికారుల తీరు వల్ల మొత్తం డిపార్ట్‌మెంట్ పరువు బజారున పడుతోంది. పైసలిస్తే చాలు బరితెగించి దోపిడీదారులతోనూ కుమ్మక్కై భూములను మాయం చేస్తున్నారు. లంచగొండి ఆఫీసర్లు అమాయకుల జీవితాలతో ఆడుకుంటూ వాళ్లను రోడ్డున పడేస్తున్నారు. ఇలాంటి ఘటనే హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం శ్రీరాములపల్లిలో వెలుగుచూసింది. ప్రభుత్వ నిబంధనలకు పాతరేసిన తహసీల్దార్ గ్రామంలోని ఇండ్ల స్థలాల భూమికి పట్టా చేసి పాస్ బుక్ జారీ చేయడం కలకలంరేపుతోంది. కాలనీవాసులకు తెలియకుండానే వారు నివసిస్తున్న 2 ఎకరాల 6 గుంటల భూమిని స్వాహా చేసేందుకు పన్నిన పన్నాగం బెడిసికొట్టింది. మాజీ సర్పంచ్‌తో కుమ్మక్కైన తహసీల్దార్ ఇంతటి దారుణానికి తెగబడ్డారని బాధితులు ఆరోపిస్తున్నారు. తమకు అన్యాయం చేసిన మండల రెవెన్యూ అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మా భూములు మాకు దక్కే వరకు పోరాడుతామని తేల్చి చెబుతున్నారు. ఈమేరకు ఇప్పటికే కమలాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితులు త్వరలోనే జిల్లా కలెక్టర్ తోపాటు పోలీస్ కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేయనున్నారు. కాగా, రైతు వద్ద లంచం తీసుకుంటూ ఇక్కడ విధులు నిర్వహించిన తహసీల్దార్ మాధవి గత మేనెలలో ఏసీబీకి పట్టుబడ్డారు. ఏసీబీ వలకు చిక్కుతున్నా రెవెన్యూ అధికారుల తీరులో మార్పు రావడంలేదని స్థానికులు చర్చించుకుంటున్నారు.

-అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి





## డీటీసీ అరెస్ట్ డీటీవో సస్పెన్షన్ ..

05

- అక్రమాస్తుల కేసులో పుప్పాల శ్రీనివాస్..
- అవినీతి ఆరోపణలతో గంధం లక్ష్మిపై వేటు
- ఎంవీఐ శోభన్ కుమార్‌కు డీటీవోగా అదనపు బాధ్యతలు
- రవాణాశాఖలో భారీ కుదుపు
- గంటల వ్యవధిలోనే కీలక పరిణామాలు
- అక్రమార్కుల గుండెల్లో రైళ్లు..
- అవినీతికి కేరాఫ్‌గా వరంగల్ జిల్లా రవాణాశాఖ కార్యాలయం !



## నకిలీ వైద్యులు 5 వేల మంది

- పట్టణ ప్రాంతాల్లోనే సుమారు 2, 500 మంది
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇష్టారాజ్యం
- రోగుల ప్రాణాలతో చెలగాటం
- ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి
- అనుమానం ఉంటే 91543 82727 నంబర్‌లో ఫిర్యాదు చేయండి
- ఇటీవల 80 దవాఖానల్లో రైడ్స్.. 20 కేసులు నమోదు
- తెలంగాణ రాష్ట్ర వైద్య మండలి పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డాక్టర్ వి. నరేష్ కుమార్

06

శనివారం
08.02.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people

# రాకేష్ భేష్

## సాధారణ స్థాయి నుంచి ఎదిగిన ఓరుగల్లు యువకుడు

- టెక్ దిగ్గజ కంపెనీల్లో తనదైన ముద్ర
- మైక్రోసాఫ్ట్, సేల్స్ ఫోర్స్ సంస్థల్లో కీలక బాధ్యతలు
- బిట్స్ పిలానీ నుంచి ఏఐలో మాస్టర్స్ డిగ్రీ..
- విద్యార్థి స్థాయి నుంచే పరిశోధనల్లో మేటి..



**సాధారణ ఇంజినీరింగ్ కాలేజీ నుండి ప్రపంచస్థాయి ఇంజినీర్‌గా ఎదిగిన తెలుగు తేజం.. తెలుగు రాష్ట్రాల ప్రజలకు స్ఫూర్తినిచ్చే అద్భుతమైన విజయం గురించి ఈరోజు తెలుసుకుందాం. ఒక సాధారణ ఇంజినీరింగ్ కాలేజీలో చదివి, ప్రపంచస్థాయి పోటీలో సత్తాచాటి, ఆపై టెక్ దిగ్గజ కంపెనీలలో తనదైన ముద్రవేసిన యువకుని ప్రయాణం ఎందరికో స్ఫూర్తిదాయకం. హన్మకొండకు చెందిన రాకేష్‌రావు వేముల. ఎస్సార్ ఇంజినీరింగ్ కాలేజీలో చదువుతున్న రోజుల్లోనే 2011లో ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మక ప్రోగ్రామింగ్ పోటీ అయిన ఏసీఎం–ఐసీపీసీలో ఫైనలిస్ట్‌గా నిలిచి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ప్రపంచంలోని టాప్ ఇంజినీరింగ్ కాలేజీల విద్యార్థులతో పోటీపడి ఈ ఘనత సాధించారు. అంతేకాదు, కళాశాలలో చదువుతున్నప్పుడే, 2012లో ఆండ్రాయిడ్ ఉపయోగించి వైర్‌లెస్ నియంత్రిత వాహన వ్యవస్థకు నమూనాని ఒంటరిగా రూపొందించాడు. రాకేష్‌రావు ప్రతిభను గుర్తించిన కళాశాల ఆయన్ను ఎంతగానో ప్రోత్సహించింది. అతని విజయాన్ని వేడుక చేసుకుంది. రెండు సంవత్సరాల కఠోర పరిశ్రమ ఫలించి, కళాశాల చివరి రోజుల్లో ప్రత్యక్ష ఉత్పత్తిని చూసినప్పుడు అతని కల నిజమైంది. ఆ తర్వాత, కాగ్నిజెంట్ సంస్థలో ప్రోగ్రామర్‌గా తన ప్రయాణం ప్రారంభించాడు. అక్కడ ఫీల్డ్ ఇంజినీర్ల సమస్యలకు పరిష్కారం కనుగొనేందుకు అనేక వెబ్‌సైట్‌లు, ఫీల్డ్ యాప్‌లను రూపొందించాడు. ఇంటర్నెట్ లేని ప్రదేశాలలో కూడా డేటా అందుబాటులో ఉండేలా, సింక్ చేసే వ్యవస్థలను అభివృద్ధి చేశాడు. దీని ద్వారా ఫీల్డ్ ఇంజినీర్ల పనితీరు గణనీయంగా మెరుగుపడింది.**

- అక్షరదర్బార్, వరంగల్

## హాకథాన్‌లో విజేత

కాగ్నిజెంట్ తర్వాత మైక్రోసాఫ్ట్‌లో చేరాడు. ఎన్నో ఇంటర్వ్యూలను విజయవంతంగా పూర్తిచేసి తన కోడింగ్, ఆల్గారిథమ్ డిజైన్ థింకింగ్ నైపుణ్యాలను నిరూపించుకున్నాడు. అక్కడ టాప్ ఆటోమొబైల్, ఫర్మ్‌వేర్ కంపెనీలు ఉపయోగించే లాట్ ఫ్రేమ్‌వర్క్‌లు, సొల్యూషన్స్‌ను రూపొందించాడు. అంతేకాదు, ఒన్ డ్రైవ్ కోసం సమర్థవంతమైన ప్రొడక్ట్ ఫ్లోను అభివృద్ధి చేశాడు. ఎంఎస్–టీమ్స్ యాప్ కోసం పునాదిని అందించేలా దాని స్కేలింగ్ సామర్థ్యాలను మెరుగుపరిచాడు. మైక్రోసాఫ్ట్‌లో దాదాపు 6 సంవత్సరాలు పనిచేస్తూనే బిట్స్ పిలానీ నుండి ఏఐ లో మాస్టర్స్ డిగ్రీని కూడా పూర్తి చేశాడు. 2021లో మైక్రోసాఫ్ట్ ఉద్యోగుల కోసం నిర్వహించిన హాకథాన్‌లో విజేతగా నిలిచాడు. ప్రస్తుతం సేల్స్‌ఫోర్స్‌లో పనిచేస్తున్నాడు. రన్‌టైమ్ సెక్యూరిటీకి నాయకత్వం వహిస్తున్నాడు. ఏఐపై తనకున్న పరిజ్ఞానాన్ని ఉపయోగించి భవిష్యత్తులో వచ్చే ముప్పులను గుర్తించి, ఏఐ మోడల్స్‌తో వాటిని నివారిస్తున్నాడు. సేల్స్‌ఫోర్స్‌లో 3+ సంవత్సరాలుగా పనిచేస్తూ, ఉన్న సిస్టమ్‌లను స్కేల్ చేయడం ద్వారా సంస్థకు ఎంతో ఉపయోగపడ్డాడు. క్లౌడ్ వినియోగాన్ని ఆప్టిమైజ్చే యడం ద్వారా సంవత్సరానికి కనీసం రూ. 10 కోట్ల పైగా ఖర్చులను తగ్గించాడు. డబ్బు ఆదా చేయడం ద్వారా వ్యాపారాన్ని మరింత విస్తరించడానికి తోడ్పాటునందించవచ్చు నమ్ము తాడు. విశ్లేషణ తర్వాత, ఉపయోగాన్ని ఆప్టిమైజ్ చేస్తాడు, పనితీరును మెరుగుపరుస్తాడు. కార్యాచరణ వ్యయాన్ని తగ్గించడం ద్వారా సంస్థ ఆదాయ వృద్ధికి తోడ్పాటు నందిస్తాడు.








సాధించిన అవార్డులు

## స్ఫూర్తిదాయక ప్రయాణం

ఇవే కాకుండా, రాకేష్ తన ఖాళీ సమయంలో తోటి ఉద్యోగులకు, టెక్ ఆశావహులకు నైపుణ్యాలను మెరుగుపరచడానికి మెంటార్ చేస్తున్నాడు. ఇటీవలి రోజుల్లో, ఏఐ నిపుణుడిగా, భవిష్యత్తులోని ఏఐ విధానాలపై అవగాహన, జ్ఞానాన్ని వ్యాప్తి చేయడానికి ఏఐ కార్యక్రమాలలో స్వచ్ఛందంగా పాల్గొంటున్నాడు. ఈ యువకుని ప్రయాణం మనందరికీ ఒక స్ఫూర్తిదాయకమైన ఉదాహరణ. సాధారణ నేపథ్యం నుండి వచ్చినప్పటికీ, తన పట్టుదల, కృషి, ప్రతిభతో అతను అసాధారణ విజయాలు సాధించాడు. మనమంతా అతనిని ఆదర్శంగా తీసుకుని, కష్టపడి చదివి, మన లక్ష్యాలను సాధించాలని ఆశిద్దాం. అతను ఇదే ఉత్సాహంతో ముందుకు సాగి, మరింత గొప్ప విజయాలు సాధించాలని, అవసరమైన వారికి సహాయం చేస్తూ ఉండాలని ఆశిస్తున్నాం. ఈరోజు, ఫిబ్రవరి 8వ తేదీ రాకేష్‌రావు పుట్టినరోజు. రాకేష్‌రావు వేములకి జన్మదిన శుభాకాంక్షలు.





అక్షర దర్బార్
voice of the people
శనివారం
08.02.2025
www.aksharadarbar.com



అవగాహన కల్పిస్తున్న బ్రాంచ్ మేనేజర్ మల్లేష్

## వన్ టైం సెటిల్ మెంటును సద్వినియోగం చేసుకోండి

**- గోరికొత్తపల్లి బ్రాంచ్ మేనేజర్ మల్లేష్**

అక్షర దర్బార్, శాయంపేట : తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (పూర్వపు ఏపీజీవీబీ) రుణాలు చెల్లించక ఇబ్బంది పడుతున్న రైతులు వన్ టైం సెటిల్మెంటును సద్వినియోగం చేసుకోవాలని గోరికొత్తపల్లి బ్యాంక్ మేనేజర్ మల్లేష్ అ న్నారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాల్లో పర్య టించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మల్లేష్ మాట్లాడుతూ వన్ టైం సెటిల్మెంట్ ద్వారా 75% రాయితీతో మొండి బకాయిలను సద్వినియోగం చేసుకోవాలని, ఈ అవకాశం ఫిబ్రవరి 28 వరకు మాత్రమే ఉంటుందని అన్నారు. రైతులు రుణ విముక్తి అయ్యేందుకు మంచి అవకాశమని తెలిపారు.

## ఢిల్లీ ప్రజలది అద్భుతమైన తీర్పు

**బీజేవైఎం జిల్లా కార్యదర్శి లడే శివ**



అక్షర దర్బార్, పరకాల : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు అద్భుతమైన తీర్పునిచ్చారని బీజేవైఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి లడే శివ అన్నారు. ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ, అరవింద్ కేజ్రీవాల్ హామీలను ప్రజలు నమ్మలేదని ఆప్, కాంగ్రెస్ పై ప్రజలకు ఎంత వ్యతిరేకత ఉందో తాజా ఫలితాలను బట్టి అర్థమవుతోందన్నారు. ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ పూర్తిస్థాయిలో విజయం సాధించడం హర్షనీయం అని కాంగ్రెస్, ఆప్ పార్టీలు ఎన్ని రకాలుగా ప్రచారాలు చేసిన ప్రజలు వారిని తిరస్కరించి డబుల్ ఇంజన్ సర్కార్ ను గెలిపించారాని అన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లోను ఢిల్లీ ప్రజలు బిజెపి కి పూర్తి మద్దతుని ఇచ్చారని గుర్తు చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రాలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కమ్మపల్లిలో గుప్తనిధుల తవ్వకాల కలకలం

అక్షర దర్బార్, నర్సంపేట  : నర్సంపేట మండలంలోని కమ్మపల్లి గ్రామంలో గుప్తనిధుల కలకలం రేపింది. గ్రామ శివారులో ఓ ముఠా సభ్యులు శుక్రవారం రాత్రి గ్రామంలో ఓ వివాహం భరత్ జరుగుతుండగా ఇదే ఆదనుగా భావించి  కొంతమంది కలిసి జెసిబి సహాయంతో తవ్వకాలు ప్రారంభించారు. గమనించిన కొందరు గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించగా నర్సంపేట, నల్లబెల్లి, దుగ్గొండి పోలీసులు వారిని పట్టుకునే ప్రయత్నం చేయగా ద్విచక్ర వాహనంపై ముఠా సభ్యులు పారిపోగా ఇద్దరిని పోలీసులు అదుపులో తీసుకున్నట్లు సమాచారం. దీంతో సంఘటన స్థలంలో రెండు ద్విచక్ర వాహనాలు, ఓ జెసిబితో సహా ఇద్దరు ముఠా సభ్యులను పట్టుకుని విచారిస్తున్నట్లు తెలిసింది

## చిన్నారి వైద్యం కోసం

# దంపతుల ఆపన్న హస్తం

- **అరుదైన వ్యాధితో బాధపడుతున్న ఓ చిన్నారి**
- **సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న కల్వలకు చెందిన రాజేష్-హేమలత**
- **వైద్యం కోసం దంపతుల విరాళాల సేకరణ**
- **చిన్నారి తల్లిదండ్రులకు రూ.3.20లక్షలు అందజేత**
- **అభినందించిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి**


చిన్నారి తల్లిదండ్రులకు నగదును అందజేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, రాజేష్, హేమలత దంపతులు

అక్షర దర్బార్, కేసముద్రం: అరుదైన వ్యాధితో బాధపడుతున్న ఓ చిన్నారి వైద్యం కోసం కల్వలకు చెందిన దంపతులు భారీ మొత్తంలో విరాళాలు సేకరించి తమ దయార్థ హృదయాన్ని చాటుకున్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన గార వినోద్ కుమార్, విజయ దంపతుల కుమార్తె విశృత ప్రియాన్షి అరుదైన వ్యాధితో బాధపడుతోంది. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన బొగ్గుల రాజేష్, హేమలత దంపతులు విరాళాలను సేకరించారు. వీరు హైదరాబాద్ లో ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ లో పనిచేస్తున్నారు. తాము పని చేసే పాఠశాల సిబ్బంది,  మిత్రులు,బంధువులు ఇలా తెలిసిన వారు 290 మంది నుంచి రూ.3.13లక్షలను సేకరించారు. శనివారం కల్వలలో నిర్వహించిన కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి చేతుల మీదుగా చిన్నారి కుటుంబానికి అందజేశారు. ఆ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న గంట సంజీవరెడ్డి అప్పటికప్పుడు స్పందించి తన వంతు సాయంగా రూ.5వేలు, గ్రామస్తుడు పొడేటి దినేష్ రూ.2వేలను అందజేశారు. మొత్తంగా బాధిత కుటుంబానికి రూ.3.20లక్షలను అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమంలో చూసి చిన్నారి వైద్య సహాయం కోసం బొగ్గుల రాజేష్, హేమలత దంపతులు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ దంపతులు గతంలోనూ గ్రామంలో రెండు కుటుంబాలకు ఇలాగే సహాయాన్ని అందించారని గుర్తు చేశారు. ప్రభుత్వం తరఫున చిన్నారికి వైద్య సహాయం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింతనూరి వెంకన్న,బొగ్గుల నాగయ్య, కేసముద్రం కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర రావు,బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు మోడెం రవీందర్ గౌడ్,బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగాల పిచ్చయ్య,గంట బాలకృష్ణారెడ్డి, చింతనూరి రాజయ్య,చీకటి ఏలాద్రి,ఏదునూరి మహేందర్,పొడెటి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల పేరుతో ప్రభుత్వం దగా

- **రేషన్ కార్డుల కోసం ఇంకెన్నిసార్లు మోసం చేస్తారు**
- **బీఆర్ఎస్ నేత పోలెపాక రాజు**



అక్షర దర్బార్,కేసముద్రం : రేషన్ కార్డులకు మీసేవ దరఖాస్తుల పేరుతో కాంగ్రెస్ పార్టీ మరోసారి దగా చేస్తోందంటూ మహమూద్ పట్నం బీఆర్ఎస్ గ్రామ నాయకులు పోలెపాక రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దరఖాస్తుల పేరిట ప్రజలను ఇంకెన్నిసార్లు మోసం చేస్తారని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ప్రజా పాలనలో దరఖాస్తులు తీసుకున్నారు. కులగణనలో వివరాలు తీసుకున్నారు. గ్రామసభల పేరుతో డ్రామా చేశారు. ఇప్పుడు మీ సేవలో దరఖాస్తులు అంటున్నారు... ప్రజా పాలన, గ్రామసభల దరఖాస్తులకు విలువ లేదా అని ప్రశ్నించారు. దరఖాస్తుల పేరిట దగా చేయడం తప్ప, 14 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని విమర్శించారు. ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేసి నిరుపేదలకు, రైతులకు బాసటగా నిలవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు.


రక్తదానం చేస్తున్న రాసమల్ల క్రిష్ణ

## 8వ సారి రక్తదానం

**ఆదర్శంగా నిలుస్తున్న రాసమల్ల క్రిష్ణ**

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక రోగికి అత్యవసరంగా రక్తం అవసరం ఉండడంతో అదే హాస్పిటల్లో పనిచేస్తున్న రేడియో గ్రాఫర్స్ రాసమల కృష్ణ స్పందించి ఆ రోగికి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడారు. ఆయన అత్యవసర పరిస్థితుల్లో ఇప్పటివరకు 8 సార్లు రక్తదానం చేశారని ప్రభుత్వ హస్పటల్ సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఆర్ ఎం ఓ డాక్టర్ బాలకృష్ణ, హాస్పిటల్ సిబ్బంది బొచ్చు సుమలత, మేకల శివకుమార్, కుక్కల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి కాళేశ్వరం  దేవస్థానంలో  ఆదివారం  జరుగనున్న మహా  కుంభాభిషేకం  చివరి  రోజు  మహోత్సవానికి భక్తులు భారీగా  వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్  మాట్లాడుతూ.. భక్తుల రద్దీ దృష్ట్యా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## పీఆర్పీని వెంటనే చెల్లించాలి

**ఎస్ఓటు జీఎంకు అధికారుల సంఘం వినతి**

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : 2022-23 ఆర్థిక సంవత్సరానికి అధికారులకు రావాల్సిన పీఆర్పీని యాజమాన్యం వెంటనే చెల్లించాలని కోరుతూ శనివారం ఎస్ఓటు జీఎం కవీంద్రను కలిసి భూపాలపల్లి ఏరియా సింగరేణి అధికారుల సంఘం అధ్యక్షుడు టి.వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో సింగరేణి అధికారులు వినతి పత్రం అందజేశారు. అధికారుల ప్రమోషన్ పాలసీలపై నిర్ణయం తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి, వివిధ విభాగాల అధికారులు, మేనేజర్లు ఉన్నారు.


ఎస్ఓటు మేనేజర్ కు వినతిపత్రం ఇస్తున్న అధికారులు

శనివారం
08.02.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



# ఇండ్ల జాగకు పట్టా పాస్ బుక్

- 2 ఎకరాల 6 గుంటల భూమికి ఎసరు !
- కమలాపూర్ తహసీల్దార్ బరితెగింపు
- మాజీ సర్పంచ్‌తో కుమ్మక్కై దందా
- రెవెన్యూ అధికారుల తీరుపై గ్రామస్తుల ఆగ్రహం
- బాధ్యులైన ఆఫీసర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- ఇప్పటికే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు
- త్వరలోనే కలెక్టర్, సీపీని కలిసేందుకు రెడీ
- రైతు నుంచి లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన గత ఎమ్మార్వో..
- అయినా మారని అధికారుల తీరు
- అక్రమాలకు అడ్డాగా మారిన మండల రెవెన్యూ కార్యాలయం

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: రెవెన్యూశాఖలోని కొందరు అధికారుల తీరు వల్ల మొత్తం డిపార్ట్‌మెంట్ పరువు బజారున పడుతోంది. పైసలిస్తే చాలు బరితెగించి దోపిడీదారులతోనూ కుమ్మక్కై భూములను మాయం చేస్తున్నారు. లంచగొండి ఆఫీసర్లు అమాయకుల జీవితాలతో ఆడుకుంటూ వాళ్లను రోడ్డున పడేస్తున్నారు. ఇలాంటి ఘటనే హన్మకొండ జిల్లా కమల ◌ాపూర్ మండలం శ్రీరాములపల్లిలో వెలుగుచూసింది. ప్రభుత్వ నిబంధనలకు పాతరేసిన తహసీల్దార్ గ్రామంలోని ఇండ్ల స్థలాల భూమికి పట్టా చేసి పాస్ బుక్ జారీ చేయడం కలకలంరేపుతోంది. కాలనీవాసులకు తెలియకుండానే వారు నివసిస్తున్న 2 ఎకరాల 6 గుంటల భూమిని స్వాహా చేసేందుకు పన్నిన పన్నాగం బెడిసికొట్టింది. మాజీ సర్పంచ్‌తో కుమ్మక్కైన తహసీల్దార్ ఇంతటి దారుణానికి తెగబడ్డారని బాధితులు ఆరోపిస్తున్నారు. తమకు అన్యాయం చేసిన మండల రెవెన్యూ అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మా భూములు మాకు దక్కే వరకు పోరాడుతామని తేల్చి చెబుతున్నారు. ఈమేరకు ఇప్పటికే కమల◌ాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితులు త్వరలోనే జిల్లా కలెక్టర్‌తోపాటు పోలీస్ కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేయనున్నారు. కాగా, రైతు వద్ద లంచం తీసుకుంటూ ఇక్కడ విధులు నిర్వహించిన తహసీల్దార్ మాధవి గత మేనెలలో ఏసీబీకి పట్టుబడ్డారు. ఏసీబీ వలకు చిక్కుతున్నా రెవెన్యూ అధికారుల తీరులో మార్పు రావడంలేదని స్థానికులు చర్చించుకుంటున్నారు.

## అసలేం జరిగింది..

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం శ్రీరాములపల్లి గ్రామంలోని 6, 7, 8 వార్డుల్లో 40 కుటుంబాలు సుమారు 40 ఏండ్లుగా నివాసం ఉంటున్నాయి. వీరంతా కొద్ది సంవత్సరాల కింద భూములు కొనుగోలు చేసి ఇండ్లు నిర్మించుకుని నివసిస్తున్నారు. వీరికి ఎలాంటి డాక్యుమెంట్లు లేవు. దీన్ని ఆసరాగా చేసుకున్న గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఈ భూమిని కొల్లగొట్టేందుకు పథకం రచించాడు. ఇందుకోసం కమల◌ాపూర్ ఎమ్మార్వో ఆఫీస్‌లోని కీలక అధికారులతో ముందే డీల్ కుదుర్చుకున్నాడు. ఇంకే ముందిఅక్రమార్జనకు అలవాటు పడిన అధికారులు నిబంధనలన్నీ పక్కన పెట్టారు. ఎక్కడాలేని విధంగా ఇండ్ల స్థలాల భూమికి పట్టా చేయడమేగాక పాస్ బుక్ సైతం జారీచేశారు. ఇండ్ల స్థలాల భూమి, గ్రామ కంఠంలోని భూమిని రిజిస్ట్రేషన్ చేయడానికి రెవెన్యూ అధికారులు ఎలాంటి అధికారంలేదు. కానీ కాసుల కోసం కక్కుర్తిపడి మూడు సర్వే నంబర్లలోని రెండు ఎకరాల ఆరు గుంటల భూమిని మాజీ సర్పంచ్‌కు పట్టా చేసి పాస్‌బుక్ అందించాడు మండల రెవెన్యూ అధికారి. ధరణి పోర్టల్ ఓపెన్ చేయగానే ఆ మూడు సర్వే నంబర్లలో ఇండ్లు ఉన్నట్లు మ్యాప్‌లో కనపడినప్పటికీ ఇవేం పట్టించుకోకుండా పట్టా చేయడం గమనార్హం. ఆ ప్రాంతంలో ఇండ్లు ఉన్నట్లు తెలిసీ ఇష్టారాజ్యంగా రిజిస్ట్రేషన్ చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. పేదల భూములపై కన్నేసిన మాజీ సర్పంచ్, ఆయనకు సహకరించిన తహసీల్దార్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై ఇప్పటికే కమలాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. త్వరలోనే కలెక్టర్‌తోపాటు వరంగల్ పోలీస్ కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేయనున్నారు.

# రాయపర్తిలో బీఆర్ఎస్ కు బిగ్ షాక్

- కారుకు బై చెప్పిన బిల్లా సుధీర్ రెడ్డి
- మాజీ మంత్రి దయాకర్ రావుకు అత్యంత ఆప్తుడిగా గుర్తింపు



అక్షర దర్బార్,తొర్రూరు : పాలకుర్తి నియోజకవర్గంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు మరో షాక్ తగిలింది. పార్టీలో అతి సన్నితంగా ఉండే బిల్లా సుధీర్ రెడ్డి పార్టీకి రాజీనామా చేయడం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. గతంలో పాలకుర్తి నియోజకవర్గం నుండి ఓటమి ముంచుకొస్తున్న తరుణంలో తన సొంత మండలం రాయపర్తి నుండి అనూహ్యమైన రీతిలో దయాకర్ రావు గెలువడానికి మెజారిటీ ఇచ్చిన సందర్భం ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఎర్రబెల్లిని ఆరాధించే సుధీర్ రెడ్డి ఒక్కసారిగా ఎందుకు పార్టీని విడాల్సివచ్చిందో పార్టీ శ్రేణుల్లో, నియోజకవర్గంలో రకరకాల గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎర్రబెల్లి దయాకర్ రావు ఓటమి తర్వాత కూడా నిరంకుశ వైఖరికి నిరసనగా పార్టీకి రాజీనామా చేసినట్లు వీనికిడి. సుధీర్ రెడ్డి రాజీనామా విషయాన్ని తనకు అనుకూలంగా పార్టీ నుండి తానే సస్పెండ్ చేస్తున్నట్లు ఎర్రబెల్లి చెప్పడం పార్టీలోనూ, నియోజకవర్గంలో హాస్యాస్పదంగా వర్ణిస్తున్నారు. ఈ విషయంపై బిల్లా సుధీర్ రెడ్డిని వివరణ కోరగా..రాజీనామా విషయాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు చెప్పానని ఇప్పుడు సస్పెండ్ అని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. కల్లబొల్లి మాటలతో పార్టీలోకి రమ్మని పార్టీలో ఉన్నత పదవులు ఇస్తానని మాట ఇచ్చి దయాకర్ రావు బతిమిలాడిన విషయం పార్టీలో అందరికీ తెలుసని గుర్తు చేశారు. దయాకర్ రావును నమ్మి మోసపోయానని, పార్టీలో తనకు ఎన్నో అవమానాలు జరిగిన పార్టీ కోసం కష్టపడి పనిచేశానని తెలిపారు.

# ఏకవీర ఆలయం పునరుద్ధరణ

- పాకాలలో ప్రత్యేక పక్షుల పార్కు, మ్యూజియం
- శిల్పారామం ఏర్పాటుకు స్థలం గుర్తించాలి
- పర్యాటక రంగ అభివృద్ధికి సమన్వయంతో కృషి
- కలెక్టర్ సత్య శారద



అక్షరదర్బార్, వరంగల్: జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద చైర్ పర్సన్ హోదాలో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీతో కలిసి జిల్లా పర్యాటక ప్రమోషన్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పర్యాటక రంగం అభివృద్ధి చెందడానికి అనేక అవకాశాలు కలవని, ఆ దిశగా పర్యాటక ప్రదేశాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం వల్ల పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. జిల్లాలోని మొగిలిచర్ల గ్రామంలో ఏకవీర దేవాలయాన్ని ప్రణాళిక బద్ధంగా పునరుద్ధరణ చేసి యునెస్కోలో గుర్తింపు పొందే స్థాయికి తీసుకోరావాలన్నారు. దీనికిగాను రెవెన్యూ, పురావస్తు శాఖ, కుడా అధికారులు, చరిత్రకారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఏకవీర దేవాలయం పునరుద్ధరణకు చేపట్టాల్సిన పనులు, కావలసిన నిధులపై సవివరమైన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. దేవాలయ ప్రాంతాన్ని రెవిన్యూ శాఖ హద్దులను ఏర్పాటు చేసినందున చెట్లతో గ్రీన్ ప్రహరీని ఏర్పాటు చేయాలని, ఆ ప్రాంతాన్ని చదును చేసి, పురాతన బావిని పరిశుభ్రం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఏకవీర దేవాలయం సమీపంలో ఉన్న ప్రాశస్త్యం గల వివిధ రకాల 55 శిల్పాలను దేవాలయ ప్రాంగణంలోకి తరలించి శిల్పాల పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు.

## - పాకాలలో పక్షుల పార్కు

జిల్లాలో గల 20 ప్రాంతాలలో ఐదు ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా మరింత అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వానికి నిధుల మంజూరి కొరకు ప్రతిపాదనలు పంపాలన్నారు. పాకాలలో బోటింగ్, బట్టర్ ఫ్లయ్ పార్క్, కాటేజ్ లు ఏర్పాటు చేసి ఇప్పటికే ఎకో టూరిజంగా అభివృద్ధి చేయడం జరిగిందని, వివిధ రకాల పక్షులతో ప్రత్యేకంగా పక్షుల పార్క్, పురావస్తు శాఖ మ్యూజియం కూడా ఏర్పాటు చేసి మరింత బలోపేతానికి చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం పర్యాటక రంగాన్ని ప్రోత్సహిస్తున్న హోమ్ స్టేలో భాగంగా పాకాల సమీపంలో కోయ తెగ ఉన్న గ్రామాన్ని గుర్తించాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో శిల్పారామం ఏర్పాటుకు 3 నుండి 5 ఎకరాల స్థలాన్ని గుర్తించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పర్యాటక ప్రాంతాల్లో సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రతి పర్యాటక ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం కార్యాచరణ రూపొందించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలలు, కళాశాలలో ఏర్పాటుచేసిన సుమారు 500 యువ టూరిజమ్ క్లబ్ లకు పర్యాటక రంగ అభివృద్ధి దిశగా అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఇంటాక్ట్ కో కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారావు, రెవెన్యూ, పురావస్తు, దేవాదాయ, అటవీ, గిరిజన సంక్షేమ , జిడబ్ల్యూఎంసీ, శాఖల అధికారులు, చరిత్రకారులు తదితరులు పాల్గొన్నారు.



డీటీసీ పుప్పాల శ్రీనివాస్





కలెక్టర్ సత్య శారదను మర్యాదపూర్వకంగా కలిసిన రవాణా శాఖ వరంగల్ జిల్లా ఇన్చార్జి అధికారి శోభన్ బాబు

# డీటీసీ అరెస్ట్..
# డీటీవో సస్పెన్షన్..

- అక్రమాస్తుల కేసులో పుప్పాల శ్రీనివాస్..
- అవినీతి ఆరోపణలతో గంధం లక్ష్మిపై వేటు
- ఎంవీఐ శోభన్ కుమార్‌కు డీటీవోగా ఆదనపు బాధ్యతలు
- రవాణాశాఖలో భారీ కుదుపు
- గంటల వ్యవధిలోనే కీలక పరిణామాలు
- అక్రమార్కుల గుండెల్లో రైళ్లు..
- అవినీతికి కేరాఫ్‌గా వరంగల్ జిల్లా రవాణాశాఖ కార్యాలయం !

అక్షరదర్బార్, వరంగల్: ఆదాయానికి మించి అస్తులు కూడబెట్టిన కేసులో ఉమ్మడి వరంగల్ జిల్లా రవాణాశాఖ ఉప కమిషనర్ (డీటీసీ) పుప్పాల శ్రీనివాస్‌ను ఏసీబీ అధికారులు ఇవాళ అరెస్ట్ చేశారు. వరంగల్ జిల్లా రవాణా అధికారి (డీటీవో) గంధం లక్ష్మిని విధుల నుండి సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదే కార్యాలయంలో పని చేస్తున్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆర్ శోభన్ కుమార్‌కు డీటీవోగా పూర్తి ఆదనపు బాధ్యతలు ఇస్తూ ఆదేశాలచ్చింది. అయితే.. గంటల వ్యవధిలోనే ఇద్దరు ఉన్నతాధికారుల్లో ఒకరు ఏసీబీకి పట్టుబడి అరెస్టవడం, మరొకరు అవినీతి ఆరోపణలతో సస్పెన్షన్‌కు గురవడం డిపార్ట్‌మెంట్‌లో కలకలం రేపింది. వరంగల్ జిల్లా రవాణాశాఖ కార్యాలయం అవినీతికి కేరాఫ్‌గా మారిందన్న విమర్శలున్నాయి. లంచం ఇవ్వనిదే ఇక్కడ ఫైల్ కదలదనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఈ క్రమంలోనే ఇద్దరు ఆఫీసర్లపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడం డిపార్ట్‌మెంట్‌లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ రెండు సంఘటనలు కార్యాలయంలో పనిచేస్తున్న అవినీతి అధికారుల్లో వణుకు పుట్టించాయి.

### భారీగా అక్రమాస్తులు..

ఉమ్మడి వరంగల్ జిల్లా రవాణాశాఖ ఉప కమిషనర్ (డీటీసీ) పుప్పాల శ్రీనివాస్‌ను అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్టు చేశారు. డీటీసీ శ్రీనివాస్ ఇళ్లల్లో ఏసీబీ అధికారులు శుక్రవారం సోదాలు నిర్వహించి ఆదాయానికి మించిన ఆస్తులున్నాయని గుర్తించారు. ఆదాయ పత్రాలు, దస్తావేజులు, స్థిర, చరాస్తులకు సంబంధించి విలువైన పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. శ్రీనివాస్ స్వస్థలమైన జగిత్యాలతోపాటు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలోనూ ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. సుమారు 10 గంటలకు పైగా ఆయన్ను విచారించారు. అనంతరం హసన్‌పర్తి మండలం చింతగట్టు క్యాంపులోని జిల్లా రవాణా శాఖ కార్యాలయానికి తీసుకుని వచ్చి పలు అంశాలపై సమాచారాన్ని సేకరించారు. అనంతరం తిరిగి ఆయన్ను ఇంటికి తీసుకెళ్లారు. శుక్రవారం అర్ధరాత్రి వరకు సోదాలు చేపట్టారు. కాగా, జిల్లా రవాణాశాఖ ఉప కమిషనర్ పుప్పాల శ్రీనివాస్ రూ. కోట్లల్లో అక్రమాస్తులు సంపాదించినట్లు ఏసీబీ అధికారులు తనిఖీల్లో గుర్తించారు. ఇందులో ఐదు వేర్వేరు ప్రాంతాల్లో 15 ఎకరాల వ్యవసాయ భూమితోపాటు 16 ఓపెన్ ప్లాట్లు ఉన్నట్లు సమాచారం. అదేవిధంగా బంగారు, వెండి ఆభరణాలు లభ్యమైనట్లు తెలిసింది. గతేడాది ఫిబ్రవరిలో ఉమ్మడి వరంగల్ డీటీసీగా బాధ్యతలు స్వీకరించిన ఆయన అంతకుముందు హైదరాబాద్ రవాణాశాఖ కార్యాలయంలో పని చేశారు.

### గంధం లక్ష్మిపై వేటు..

వరంగల్ జిల్లా రవాణా అధికారి గంధం లక్ష్మిని విధుల నుండి సస్పెండ్ చేశారు. అదే కార్యాలయంలో పని చేస్తున్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆర్ శోభన్ కుమార్‌కు డీటీవో పూర్తి ఆదనపు బాధ్యతలు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు జిల్లా రవాణా అధికారి గంధం లక్ష్మిను ఇటీవల వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రభుత్వానికి సరెండర్ చేయగా, ప్రభుత్వం లక్ష్మిని విధుల నుండి సస్పెండ్ చేస్తూ రాష్ట్ర రవాణా కార్యాలయంలో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించింది.



# విభేదాలొద్దు..

- గ్రామాల్లో అందుబాటులో ఉండండి
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలి
- స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి
- కాంగ్రెస్ శ్రేణులకు మంత్రి సీతక్క దిశానిర్దేశం

అక్షరదర్బార్, ములుగు: నాయకులు, కార్యకర్తలకు మధ్య విభేదాలుంటే తన దృష్టికి తీసుకురావాలని మంత్రి సీతక్క కాంగ్రెస్ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ కోసం అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడే వారికే స్థానిక సంస్థలలో టికెట్లు ఇస్తామని చెప్పారు. ములుగు మండలం ఇంచర్ల ఎంఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ అధ్యక్షతన నిర్వహించిన ములుగు, వెంకటాపూర్ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ..రాష్ట్రంలో ప్రభుత్వం అమ లు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలందరూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిందన్నారు. తాను మంత్రి అయిన నాటి నుండి ఇప్పటి వరకు ములుగు నియోజకవర్గం లో సుమారు 30 కోట్ల సీడీఎఫ్ నిధులతో సిసి రోడ్స్ డ్రైనేజీలు కల్వర్టులు మంజూరు చేశానన్నారు. ములుగు నూతన బస్ స్టాండ్, ఏటూరు నాగారం లో బస్ డిపోకు రూ. 80 కోట్లు, బీటీ రోడ్లకు సుమారుగా రూ. 310 కోట్ల రూపాయలు కేటాయించి పనులు ప్రారంభించామని చెప్పారు.



వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కోటగిరి సతీష్ గౌడ్


# యువత క్రీడల్లో రాణించాలి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్

అక్షర దర్బార్, టేకుమట్ల: యువత క్రీడల్లో రాణిస్తూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. ఈనెల 25 నుంచి టేకుమట్ల మండల కేంద్రంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల పోస్టర్ ని సతీష్ గౌడ్ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో టేకుమట్ల మాజీ జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి, కత్తి సంపత్, కొయ్యల చిరంజీవి, ఆదిరఘు, పొలాల సరోత్తంరెడ్డి, దొంతుల శ్రీను, కృష్ణారావు, తోట మహేందర్, దొడ్డ మల్లికార్జున్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొలుగూరి అనిల్, రేపిగుంట్ల శ్రీధర్, రాజేందర్, షరీఫ్, రంజిత్, సతీష్, విగ్నేష్, నవీన్, వినయ్, శ్రీకాంత్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలు, వసతి గృహాల్లో
# 'స్ఫూర్తి' కార్యక్రమం

అక్షర దర్బార్, ఖానాపూర్ : వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆలోచనల మేరకు విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు జిల్లాలో మొదటిసారిగా వినూత్న రీతిలో ఖానాపూర్ మండలంలోని పాఠశాలలో, వసతి గృహాల్లో 'స్ఫూర్తి' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా డిఆర్డీఓ కౌసల్యాదేవి ముఖ్యఅతిథిగా హాజరై వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని 14 ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల బాల బాలికలు, పిల్లలకు ఎదురయ్యే సమస్యలు పోటీ తత్వం, అడ్డంకులు, సవాళ్లు, అనుకోని పరిస్థితులు , ఒత్తిడిలు, ఎత్తుగడలు, సమయస్ఫూర్తి తదితర అంశాలపై అవగాహన కలిగించారు విద్యార్థులు. ఒత్తిడిని జయించి సామర్థ్యాలు పెంపొందించుకోవడానికి యూనిసెఫ్, యునెస్కో, డబ్ల్యూహెచ్ఓ, ప్రపంచ ఆరోగ్య సంస్థ బాల బాలికల జీవన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొనుటకు రూపొందించిన అంశాలను దృష్టిలో ఉంచుకొని ఈ స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. దశల వారీగా జిల్లాలోని అన్ని మండలాల్లో ఈ కార్యక్రమం స్ఫూర్తి కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు అనుభవం కలిగిన రిటైర్డ్ ఉపాధ్యాయులు జిల్లా అధికారుల సమన్వయంతో విద్యార్థులకు ఉద్వేగాలను ఎదుర్కొనే నైపుణ్యాలపై వివరించి వారిలో ఆత్మస్థైర్యం కల్పించారు. ఈ కార్యక్రమాలలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, మండల ప్రత్యేక అధికారులుగా నియమించిన 14 మంది వివిధ శాఖల జిల్లా అధికారులు ఆయా పాఠశాలల వసతి గృహాల ప్రిన్సిపాల్ లు, రిటైర్డ్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న డీఆర్డీవో కౌసల్యాదేవి



తనిఖీ చేస్తున్న సివిల్ సప్లయ్ అధికారులు

# రైస్ మిల్లుల్లో సివిల్ సప్లయ్ తనిఖీలు

అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేట డివిజన్ లోని పలు రైస్ మిల్లులలో సివిల్ సప్లై శాఖ బృందం అధికారులు శనివారం తనిఖీ చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే రాష్ట్ర సివిల్ సప్లయ్ శాఖా ఆదేశానుసారం దేవేందర్ సింగ్ చౌహాన్, ఐపీఎస్ కమిషనర్ అండ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాను ప్రకారం , సివిల్ సప్లై అండ్ విజిలెన్స్ అండ్ టాస్క్ ఫోర్స్ శశిధర్ రాజ్ రిటైర్డ్ ఎస్పి అధ్వర్యంలో నర్సంపేట డివిజన్ లోని రైస్ మిల్లులను సివిల్ సప్లయ్ శాఖా బృందం సభ్యులు ప్రభాకర్, శ్రీధర్ ఓఎస్డీ లు శ్రీధర్ రెడ్డి డిఎస్పి, పండరి సీఐ, రాఘవేందర్ వసంత్ కుమార్ లు కలిసి రైస్ మిల్లులను తనిఖీ చేసి వారికి తగు సూచనలు చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా అవకతవకలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. తనిఖీల్లో ఇన్ స్పెక్టర్లు రమణమూర్తి, సాయి రమణ, ఎస్సైలు రవికుమార్, అరుణ్,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

శనివారం
08.02.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక



# ఉమ్మడి జిల్లాలో నకిలీ వైద్యులు

# @ 5వేల మంది



- పట్టణ ప్రాంతాల్లోనే 2, 500 మంది
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇష్టారాజ్యం
- ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి
- 91543 82727 కు ఫిర్యాదు చేయండి
- ఇటీవల 80 దవాఖానల్లో రైడ్స్.. 20 కేసులు నమోదు
- అక్షర దర్బార్ తో రాష్ట్ర వైద్య మండలి పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డాక్టర్ వి. నరేష్ కుమార్
- టీజీఎంసీ స్టింగ్ ఆపరేషన్లతో అక్రమార్కుల్లో వణుకు..

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: ఉమ్మడి వరంగల్ జిల్లాలో 3,500 మంది క్వాలిఫైడ్ వైద్యులుంటే, సుమారు 5 వేల మంది నకిలీ వైద్యులున్నారు. ట్రైసిటీతో పాటు మానుకోట, జనగామ, పరకాల, భూపాలపల్లి లాంటి పట్టణ ప్రాంతాల్లో 2, 500 మంది వరకు ఉన్నట్లు ఫిర్యాదులున్నాయి. మెడికల్ షాప్‌లో ఉద్యోగిగా పని చేసిన వారు, వైద్యుడి వద్ద కొంతకాలం సహాయకుడిగా ఉన్నవారు, అంబులెన్స్‌లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్‌గా పనిచేసి మానేసిన వారు, కొందరు ఆర్ఎంపీలు, పీఎంపీలు.. ఇలాంటి చాలామంది వైద్యుడి అవతారం ఎత్తుతున్నారు. పైసల కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ధనార్జనే ధ్యేయంగా చికిత్స చేస్తున్నారు. ఈక్రమంలో పలువురు రోగులు తీవ్ర అస్వస్థకు గురవుతుండగా, మరికొందరు ప్రాణాలు కోల్పోతున్నారు. నకిలీ వైద్యుడు అని తెలిసే లోపే జరగాల్సిన నష్టం జరిగిపోతోంది. ఇలాంటి వారిపట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి. ఒకవేళ మీకు అనుమానం ఉంటే 91543 82727 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయండి అని అంటున్నారు తెలంగాణ రాష్ట్ర వైద్య మండలి పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డాక్టర్ వి. నరేష్ కుమార్. ఈక్రమంలోనే అక్షరదర్బార్‌తో ఆయన మాట్లాడారు.

## 20 కేసులు నమోదు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో నకిలీ వైద్యుల దందా ఇష్టారాజ్యంగా సాగుతోంది. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి లేకుండా, ఎంబీబీఎస్ చదవకుండా వైద్యుడి అవతారం ఎత్తుతున్నారు. అర్హత లేని నకిలీ వైద్యులు తమ పరిధికి మించి వైద్యం చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. పలు అసోసియేషన్ల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం పేరుతో 70 శాతం అర్హత లేని వైద్యులు పట్టణ ప్రాంతాల్లోనే ఉంటూ ప్రజలను, ప్రభుత్వాలను తప్పుదోవ పట్టించే విధంగా మోసపూరిత ప్రకటనలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారు. ఇటీవల అందిన ఫిర్యాదుల మేరకు అనుమతి లేకుండా నిర్వహిస్తున్న 80 దవాఖానల్లో రైడ్స్ నిర్వహించాం. ఇందులో 20 కేసులు నమోదుచేశాం. మరో 15 పెండింగ్‌లో ఉన్నాయి.

## ల్యాబ్ లతో జాగ్రత్త..

పుట్టగొడుగుల్లా ల్యాబ్‌లు, క్లినిక్‌లు పుట్టుకొస్తున్నాయి. వైద్యాధికారుల అనుమతి లేకుండానే ఆఫర్ల పేరిట కొంతమంది ల్యాబ్ టెక్నీషియన్లు ప్రజలను మోసం చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో తక్కువ ధరలకు టెస్టులు చేస్తున్నామని ప్రకటనలు ఇస్తూ పరీక్షలు చేస్తున్నారు. ముఖ్యంగా వరంగల్, హనుమకొండ, కాజీపేట ట్రైసిటీలో ఈ దందా ఎక్కువగా ఉంది. తక్కువ ధరకు పరీక్షలు చేస్తున్నారని వెళ్తే కొత్త రోగాలు అంటగట్టే ప్రమాదం నెలకొంటోంది. రిపోర్టులపై పాథాలజిస్ట్ సంతకాలని కూడా కేటుగాళ్లు ఫోర్జరీ చేస్తూ డబ్బులు దండుకుంటున్నట్లు తమ దృష్టికి వస్తోంది. ఒకవేళ మీకు ఎవరిమీదైనా అనుమానంగా ఉంటే ప్రిస్క్రిప్షన్‌లపై ఉన్న వైద్యుల పేరు, చిరునామా, ఔషధాలు, రిపోర్టుల బిల్లులు, బాధితుల వివరాలు మెయిల్ ఐడీ anti-quackerytsmc@onlinetsmc.in లేదా 91543 82727 నంబర్‌కు వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చు. బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతాం.

## ఇవీ నిబంధనలు..

అల్లోపతి వైద్యం చేయాలంటే తప్పనిసరిగా ఎంబీబీఎస్ చదివి ఉండాలి. తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌లో తప్పకుండా రిజిస్ట్రేషన్ చేయించుకొని తీరాలి. ఆ తరువాతనే రిజిస్ట్రేషన్ నంబర్ ఆధారంగా వైద్యం చేయాల్సి ఉంటుంది. అంతేగాక పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుంచి పర్మిషన్ పొంది, సంబంధిత జిల్లా వైద్యారోగ్య శాఖ నుంచి అనుమతులు తసుకున్నాకే ఏ వైద్యుడైనా చికిత్స చేయాల్సి ఉంటుంది. ఈ నిబంధనలు పాటించకపోతే చట్టపరంగా శిక్షకు అర్హులే.

# హామీల అమలులో ప్రభుత్వం విఫలం

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు




అక్షర దర్బార్,తొర్రూరు : అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..మొన్న మహారాష్ట్రలో, ఇవాళ డిల్లీలో కూడా కాంగ్రెస్ పార్టీని ప్రజలు పట్టించుకోలేదన్నారు. అదే విధంగా తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు. బీఆర్ఎస్ హయంలో ఎలాంటి దరఖాస్తులు లేకుండా సంక్షేమ పథకాలు అమలు అయ్యాయని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు ప్రతి పథకానికి మీసేవ దరఖాస్తుల పేరిట ప్రజలను గందరగోళంలో పడేస్తున్నారని మడిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో కూడా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని తప్పన్న..ఆయన పేదలకు న్యాయం చేసే సంకల్పం లేకుండా, ప్రభుత్వ నిధులను కోతలు పెట్టడమే కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. 14నెలల పాలనలో కాంగ్రెస్ చేసిందేమీ లేదని ప్రజాపాలన, గ్రామసభల పేరిట హడావుడి చేసి చివరికి మళ్ళీ మీసేవ దరఖాస్తుల పేరుతో కాలం వెళ్లదీయాలని చూస్తున్నారన్నారు. ఇది పేద ప్రజల ఆశలపై నీళ్లు చల్లినట్లే అని ఎద్దేవా చేశారు.

# ఢిల్లీ కోటపై కాషాయ జెండా

- దాదాపు 27 ఏళ్ల తర్వాత రాష్ట్రంలో అధికారం
- 48 స్థానాల్లో బీజేపీ విజయదుందుభి
- 22 స్థానాలతో సరిపెట్టుకున్న ఆప్ ..
- మూడోసారి చతికిలపడ్డ కాంగ్రెస్
- బిగ్ జీరో సొంతం చేసుకున్న హస్తంపార్టీ
- ఓటమిని అంగీకరించిన కేజ్రీవాల్
- సీఎం రేసులో పర్వేశ్ వర్మ ?

అక్షరదర్బార్, న్యూఢిల్లీ : ఢిల్లీ కోటపై దాదాపు 27 ఏళ్ల తర్వాత కాషాయ జెండా ఎగిరింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు తగ్గట్టుగానే బీజేపీ ఘన విజయం సాధించింది. అవినీతి నిర్మూలనే ప్రచారాంశంగా గత రెండు ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఆప్ ఈ ఎన్నికల్లో చతికిలపడింది. కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడోసారి బిగ్ జీరో సొంతం చేసుకుంది. బీజేపీ 48 స్థానాలు గెలుపొందగా, ఆమ్ ఆద్మీ పార్టీ 22 సీట్లతో సరిపెట్టుకుంది. కాంగ్రెస్ ఖాతా కూడా తెరవలేకపోయింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై పార్టీల నేతలు స్పందించారు. చారిత్రక విజయాన్నందించిన ఢిల్లీ ప్రజలకు ప్రధాని మోడీ కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు ఎన్నికల్లో ప్రజాతీర్పును శిరసా వహిస్తామంటూ ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఓటమిని అంగీకరించారు. ఈ ఫలితాలపై కాంగ్రెస్ సైతం స్పందించింది.

## సీఎం రేసులో పర్వేశ్ వర్మ

ఇన్నేళ్ల తర్వాత అధికారంలోకి రాబోతున్న బీజేపీ పగ్గాలను ఎవరికిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ క్రమంలోనే పలువురు పేర్లు తెరపైకి వస్తున్నాయి. ముఖ్యంగా ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేశ్ వర్మ పేరు సీఎం రేసులో ముందుంది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడైన పర్వేశ్ వర్మ 2014 నుంచి 2024 వరకు పశ్చిమ దిల్లీ నుంచి లోక్‌సభ సభ్యుడిగా కొనసాగారు. 2019లో జరిగిన ఎన్నికల్లో ఈయన రికార్డు స్థాయిలో 5.78 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఢిల్లీ చరిత్రలో ఓ లోక్‌సభ అభ్యర్థి సాధించిన అత్యధిక మెజార్టీ ఇదే కావడం విశేషం.

## కాంగ్రెస్ ఘోర పరాభవం

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడోసారి బిగ్ జీరో సొంతం చేసుకుంది. 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగానే ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఏ ఒక్క స్థానంలో పార్టీ కనీసం ప్రభావం చూపించలేకపోయింది. 90 శాతానికిపైగా స్థానాల్లో అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారంటే హస్తం పార్టీని ఢిల్లీ ప్రజలు ఏ స్థాయిలో తిరస్కరించారో అర్థమవుతోంది. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు పోటీ చేసిన నియోజకవర్గాల్లోనూ ఆ పార్టీ పెద్దగా ప్రభావం చూపించలేదు.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915